మాతాశిశు మరణాల రేటును తగ్గించడానికి శిక్షణ తరగతులు

మాట్లాడుతున్న ఆదిలాబాద్ డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్

ఎదులాపురం, ఫిబ్రవరి 20 : ఆదిలాబాద్ జిల్లాలో మాతాశిశు మరణాల రేటును తగ్గించడానికి ఆర్మాన్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులను వైద్యసిబ్బంది సద్వినియోగం చేసుకోవాలని డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని డీఎంహెచ్‌వో సమావేశ మందిరంలో సమీకృత అధిక ప్రమాద గర్భధారణ నిర్వహణ, నియమాలపై ఆర్మాన్ సంస్థ శిక్షణపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఎంహెచ్‌వో హాజరై మాట్లాడారు. హైరిస్క్ ఉన్న గర్భిణులను ఏ విధంగా గుర్తించాలి..వారికి ఏ విధంగా చికిత్స, సలహాలు ఇవ్వాలి అనే అంశాలపై ఏఎన్ఎంలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరం ఆర్మాన్ సంస్థ ప్రతినిధి డాక్టర్ చరణ్ మాట్లాడుతూ గర్భిణుల ఆరోగ్య పరిస్థితిని సమగ్రంగా మానిటర్ చేయడం, అధిక ప్రమాద గర్భధారణ గుర్తింపు, సమయోచిత వైద్య సహాయం అందించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ శిక్షణలో ఎంసీహెచ్ పీవో, డిప్యూటీ డీఎంహెచ్‌వో సాధన, ఆర్మాన్ సంస్థ ప్రతినిధుడు డాక్టర్ శివ ప్రసాద్, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

తాగునీటి తంటాలు

కౌటాల గ్రామంలో తాగునీటి కోసం ట్యాంకు వద్ద అవస్థలు పడుతున్న గ్రామస్తులు

ఆదిలాబాద్ జిల్లా గాదిగూడ మండలం మేడిగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని కౌటాల గ్రామంలో వేసవికి ముందే తాగునీటి కోసం పక్షం రోజుల నుంచి గ్రామస్తులు అవస్థలు పడాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ గ్రామంలో దాదాపు 30 కుటుంబాలు నివాసముంటున్నాయి. వాటర్ ట్యాంకు.. చేతిపంపునకు నీళ్లు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మిషన్ భగీరథ నీటిని ఒక రోజు సరఫరా చేస్తే..రెండు, మూడు రోజులు రావడం లేదు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. - నార్నూర్, ఫిబ్రవరి 20

అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర కీలకం

ఎదులాపురం, ఫిబ్రవరి 20: ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమని కలెక్టర్ రాజార్షి షా పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని తన కార్యాలయంలో టీఎన్జీవో యూనియన్ నూతన జిల్లా డైరీని అదనపు కలెక్టర్ శ్యామలాదేవితో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగులు సమష్టిగా పని చేస్తూ జిల్లాను ప్రగతి పథంలో ముందు ఉంచాలన్నారు. కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు సంద అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్‌కుమార్, రాష్ట్ర నాయకులు తిరుమల్ రెడ్డి, తాలూకా అధ్యక్ష, కార్యదర్శులు మహేందర్, అరుణ్, వార్డెన్ సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింహులు, గ్రంథాలయ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి జాదవ్ నూర్‌సింగ్, మున్సిపల్ ఉద్యోగుల జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డు ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు గోవింద్, జిల్లా బాధ్యులు గోపి, సుజాత, రాధ, చంద్రమోహన్, రాజేశ్వర్, చంద్ర శేఖర్, అనిల్, సంతోష్, ఓం ప్రసాద్, సురేందర్, మహిళా ఉద్యోగులు లక్ష్మి, రజిత, ఆశజ్యోతి, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

డైరీ ఆవిష్కరిస్తున్న ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా

ఓటర్ స్లిప్స్ పంపిణీ

బోథ్, ఫిబ్రవరి 20 : ఆదిలాబాద్ జిల్లా బోథ్, సొనాల మండలాల్లోని గ్రాడ్యుయేట్స్ పోలింగ్ బూత్ నంబర్ 78, 79, టీచర్స్ పోలింగ్ బూత్ నంబర్ 47 సంబంధించిన ఓటర్ స్లిప్స్‌ను గురువారం పంపిణీ చేశారు. బీఎల్‌వో, బీఎల్‌వో సూపర్‌వైజర్ ఓటర్ల ఇంటింటికీ వెళ్లి అందజేశారు. కార్యక్రమంలో డీటీ సూరజ్, ఆర్ఐ సునీత పాల్గొన్నారు.

విద్యార్థులు పట్టుదలతో చదివి లక్ష్యానికి చేరుకోవాలి

ఇంద్రవెల్లి, ఫిబ్రవరి 20 : పదో తరగతి విద్యార్థులు పట్టుదలతో చదివి లక్ష్యానికి చేరుకోవాలని హైమన్ డార్ఫ్ బెట్టి ఎలిజిబెత్ స్మారక గ్రంథాలయ వ్యవస్థాపక అధ్యక్షుడు దుర్వ సంతోష్ అన్నారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలంలోని ముత్నూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో హైమన్ డార్ఫ్ బెట్టి ఎలిజిబెత్ స్మారక గ్రంథాలయం ఆధ్వర్యంలో 23మంది పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. పదో తరగతి పరీక్షలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కిరణ్, నరేశ్, వెంకటేశ్‌గౌడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అసంక్రమిత వ్యాధులపై అవగాహన

దిలావర్‌పూర్, ఫిబ్రవరి 20: అసంక్రమిత వ్యాధులపై ప్రజలకు అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ ప్రియాంక అన్నారు. గురువారం నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వివిధ గ్రామాల ఆశకార్యకర్తలు వైద్య సిబ్బందితో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అసంక్రమిత వ్యాధులైన బీపీ, షుగర్, క్యాన్సర్ వంటి వ్యాధులను గుర్తించి జిల్లా కేంద్రంలోని దవాఖానల్లో నివేదికను పంపడం జరుగుతుందని అన్నారు. ఈ నెల 20 నుంచి వచ్చే నేల 30వ తేదీ వరకు అన్ని గ్రామాల్లో అసంక్రమిత వ్యాధుల నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీహెచ్‌వోలు రాజేశ్వర్, దుర్గ భవాని, ఏఎన్ఎంలు పుష్పలత, సౌందర్య, వివిధ గ్రామాల ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లును వెనక్కి తీసుకోవాలి

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 20: కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రమేశ్ అన్నారు. గురువారం నిర్మల్‌లోని మాల సంక్షేమ సంఘ భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 2011 జనాభా లెక్కల ప్రకారం వర్గీకరణ చేయడాన్ని మాల మాల ఉపకులం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ప్రభుత్వం వెంటనే ఎంపరికల్ డేటా తీసి దాని ప్రకారం సుప్రీం కోర్టు చెప్పిన విధంగా ముందుకు వెళ్లాలని అన్నారు. అనంతరం ఎమెల్యే మహేశ్వర్ రెడ్డికి వినతి ప్రతం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రంజిత్, నాయకులు దేవన్న, రాజేశ్వర్, రాఘవేందర్, స్వామి, అశోక్ పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలి

ఇచ్చోడ, ఫిబ్రవరి 20 : బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని షుర్ ఎన్జీవో జిల్లా కోఆర్డినేటర్ కే వినోద్ సూచించారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడలోని గిరిజన బాలిక రెసిడెన్షియల్, కేజీబీవీ పాఠశాల, కళాశాలలో షుర్ ఎన్జీవో ఆధ్వర్యంలో ఫీల్డ్ సూపర్‌వైజర్ ఎన్ నారాయణతో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా షుర్ ఎన్జీవో జిల్లా కోఆర్డినేటర్ వినోద్ మాట్లాడుతూ ఆడపిల్లల రక్షణ, సంరక్షణ కోసం ఒక వ్యవస్థనే పని చేస్తుందన్నారు. వారికి కోసం ప్రత్యేకంగా జేజేబీ కోర్టు, చైల్డ్‌లైన్, ఐసీపీఎస్, ఎన్జీవోలు పని చేస్తున్నాయని తెలిపారు. ఆపదలో ఉన్న వారు ఎవరికి భయపడకుండా డయల్ 100, 181, 1098 నంబర్లకు కాల్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రోజారాణి, కేజీబీవీ ఎస్‌వో మల్లిక, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ప్రాథమికొన్నత పాఠశాల తనిఖీ

దస్తురాబాద్, ఫిబ్రవరి 20 : నిర్మల్ జిల్లా దస్తురాబాద్ మండలం బుట్టపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికొన్నత పాఠశాలను గురువారం మండల విద్యాధికారి గంగాధర్ తనిఖీ చేశారు. పలు రికార్డులు, విద్యార్థుల యొక్క సామర్థ్యాలను పరిశీలించారు. ఉపాధ్యాయులు బోధించిన పాఠాలను శ్రద్ధగా వినాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధన చేయాలని సూచించారు. ఆయన వెంట హెచ్ఎం బ్రహ్మాచారి, ఉపాధ్యాయులు ఉన్నారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Khanapur Branch, Dist. Nirmal** agreed to accord Loan to **Borrower Sripathi Sathyam** S/o Narayana, Age 38 Occ: Business, R/o. H.No.2-28/23, Vil: Mandapally Mdl:Pembi, Nirmal (Dist) (Borrower / Property holder). The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(7) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property..
Hence this notice

SCHEDULE OF THE PROPERTY

Village: Maskapur, Mandal:Khanapur in Open Plot No.47,in S.Y No.336/D^ admeasuring total area 1200.00 Sq.feet equivalent to 133.33 Sq. Yards, Equivalent to 111.48 Sq.Mtrs situated at Maskapur Village of Khanapur Mandal, District Nirmal, under the jurisdiction of Regn. Sub Dist Khanapur
Bounded as: East: 10" feets wide Road, West: Plot No.35, North: Plot No.48, South: Plot No.46
Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhashnagar, Nizamabad, Cell:9848094409

మండల పరిషత్ కార్యాలయం సందర్శన

మండల పరిషత్‌లో రికార్డులు పరిశీలిస్తున్న జడ్పీ సీఈవో జితేందర్‌రెడ్డి

జైనథ్, ఫిబ్రవరి 20 : ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండల పరిషత్ కార్యాలయాన్ని గురువారం జడ్పీ సీఈవో జితేందర్ రెడ్డి సందర్శించారు. ప్రజావాణి దరఖాస్తులతో పాటు రిజిస్టర్లను పరిశీలించారు. ప్రజాపాలనలో వచ్చిన అర్జీలపై ఎప్పటికప్పుడు స్పందించాలన్నారు.అధికారులు సమయపాలన పాటించాలని సూచించారు. ఆయన వెంట ఎంపీడీవో రవీంద్రనాథ్, ఎంపీవో వెంకట్‌రాజు, సిబ్బంది ఉన్నారు.

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

విద్యార్థులతో మాట్లాడుతున్న నిర్మల్ డీఈవో రామారావు

నిర్మల్‌అర్బన్, ఫిబ్రవరి 20: పదో తరగతిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని డీఈవో రామారావు సూచించారు. గురువారం నిర్మల్ జిల్లా లక్ష్మణచాందలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు. వివిధ సబ్జెక్టులో విద్యార్థులను ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. ప్రతి అంశాన్ని విద్యార్థులు అవగాహనతో చదవాలని సూచించారు. ఏ విషయంలో సందేహాలు ఉన్న ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయుడు రాజు నాయక్, ఉపాధ్యాయులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

పరామర్శిస్తున్న బీఆర్ఎస్ నిర్మల్ నియోజక వర్గ సమన్వయకర్త రాంకిషన్‌రెడ్డి

దిలావర్‌పూర్, ఫిబ్రవరి 20: నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండలం నర్సాపూర్(జీ) గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రాంరెడ్డి అక్క ఐదు రోజుల క్రితం మృతి చెందింది. బాధిత కుటుంబ సభ్యులను గురువారం బీఆర్ఎస్ నిర్మల్ నియోజకవర్గ సమన్వయకర్త రాంకిషన్‌రెడ్డి, పార్టీ నాయకులతో కలిసి పరామర్శించారు. ఆయన వెంట దిలావర్‌పూర్, నర్సాపూర్(జీ) బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఏలాల చిన్నరెడ్డి, సుదన్, నాయకులు శ్రీధర్, గంగారెడ్డి, కార్యకర్తలు ఉన్నారు.

పురుగుల మందు తాగి ఒకరి ఆత్మహత్య

నిర్మల్‌అర్బన్, ఫిబ్రవరి 20: నిర్మల్ జిల్లా లక్ష్మణచాందకు చెందిన సీసకమ్మరి పవార్ రమేశ్(29) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సీసకమ్మరి పవార్ రమేశ్ కొద్ది రోజులుగా మద్యానికి బానిసై ఎటువంటి పని చేయకుండా తిరుగుతున్నాడు. ఈ నెల 15వ తేదిన మద్యం తాగి ఇంటికి వచ్చిన సీసకమ్మరి పవార్ రమేశ్ ఇంటికి వెళ్లడంతో, ప్రతి రోజూ ఎందుకు మద్యం తాగుతున్నావని భార్య మందలించింది. దాంతో క్షణికావేశానికి గురై పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు అతడిని నిర్మల్ ప్రభుత్వ దవాఖానకు, అనంతరం నిజామాబాద్‌కు తరలించారు. పరిస్థితి విషమించి బుధవారం రాత్రి మృతి చెందాడు. మృతుని భార్య జ్యోతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుమలత తెలిపారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

ఎదులాపురం, ఫిబ్రవరి 20 : ఆదిలాబాద్ రూరల్ మండలంలోని గురువారం పోలీసులు ప్రతేక తనిఖీ చేపట్టారు. చాంద బైపాస్ వద్ద కోట వద్ద పెంగంగ నుంచి ఇసుకను రవాణా చేస్తున్న 4, జైనథ్‌లో 3 ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నారు. స్వాధీనం చేసుకున్న ట్రాక్టర్లను మైనింగ్ అధికారులను అప్పగించామని డీఎస్పీ ఎల్.జీవన్ రెడ్డి తెలిపారు.

వివాహిత అదృశ్యం

ఎదులాపురం, ఫిబ్రవరి 20 : ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలంలోని గౌరాపూర్ గ్రామానికి చెందిన సక్రి అశ్విని అదృశ్యమైనట్లు టూ టౌన్ ఎస్ఐ విష్ణు ప్రకాశ్ తెలిపారు. బుధవారం ఇంద్రవెల్లి నుంచి పూణెకు వెళ్లేందుకు ఆదిలాబాద్ రైల్వేస్టేషన్‌కు కుటుంబ సభ్యులతో కలిసి వచ్చింది. వారందరు రైలు ఎక్కగా, ఆమెతో పాటు కుమార్తె కనిపించకుండా పోయారు. దీంతో భర్త గోరక్ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

హత్య కేసులో నిందితుడు అరెస్ట్

మాట్లాడుతున్న సీఐ ఫణిందర్

తలమడుగు, ఫిబ్రవరి 20: ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలంలోని రుయ్యాడి గ్రామంలో ఈ నెల 18వ తేదీన సొంత బావను హత్య చేసిన బావమరిది కుర్మ అశోక్‌ను గురువారం అరెస్ట్ చేసినట్లు సీఐ ఫణిందర్ తెలిపారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ మాట్లాడారు. 48 గంటల్లోనే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో రూరల్ ఎస్ఐ ముజాహిద్, తలమడుగు ఎస్ఐ అంజమ్మ, హెడ్ కానిస్టేబుల్ గోపాల్ పాల్గొన్నారు.

సిరాలలో చిరుతపులి కలకలం

భైంసాటౌన్, ఫిబ్రవరి 20 : నిర్మల్ జిల్లా భైంసా మండలంలోని సిరాలలో గురువారం సాయంత్రం చిరుతపులి సంచారం కలకలం సృష్టించింది. మహేశ్ అనే రైతు మక్కచేనులో నీళ్ల పారకం చేపడుతుండగా చిరుతపులి చేనులోకి ప్రవేశించింది. చిరుతను చూసి భయాందోళనకు గురైన మహేశ్ అరుస్తూ గ్రామం వైపు పరిగెత్తుకుంటూ వచ్చి కుటుంబీకులకు సమాచారం అందించాడు. దీంతో గ్రామస్తులు కర్రలు, పటాకులతో పొలంలోని చిరుతపులిని భయపెట్టి తరిమే ప్రయత్నం చేశారు. వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించగా అటుగా ఎవరు వెళ్ల వద్దని సూచించారు. శుక్రవారం ఉదయం పులిజాడను తెలుసుకునే ప్రయత్నం చేస్తామని అటవీ శాఖ అధికారులు తెలిపారు. కాగా బుధవారం మోహన్‌రావ్ పటేల్ అనే రైతు తన మక్క పొలంలో పంటకు కాపలాగా కుక్కను తాడుతో కట్టి ఉంచగా రాత్రిపూట గుర్తు తెలియని అడవి జంతువు మెడ కొరికి చంపేసిందని గ్రామస్తులు తెలిపారు.

అంకితభావంతో పని చేయాలి

మాట్లాడుతున్న డిప్యూటీ ఆర్ఎం ప్రవీణ్ కుమార్

భైంసా, ఫిబ్రవరి, 20 : ఉద్యోగులు అంకితభావంతో పని చేయాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా డిప్యూటీ రీజియన్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ అన్నారు. గురువారం ఆర్టీసీ ఉద్యోగుల శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సంస్థ మనదనే భావన ప్రతి ఉద్యోగిలో కలగాలని అన్నారు. కార్యక్రమంలో డీఎం హరిప్రసాద్, అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత, ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రజాపంపిణీ పకడ్బందీగా నిర్వహించాలి

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 20: ప్రజా పంపిణీని పకడ్బందీగా నిర్వహించాలని నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్ రేషన్ డీలర్లను ఆదేశించారు. గురువారం నిర్మల్ కలెక్టరేట్‌లో రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పారదర్శకంగా ప్రజా పంపిణీ ప్రక్రియను నిర్వహించాలని ఆదేశించారు. లబ్ధిదారులకు రేషన్ బియ్యం నాణ్యమైన సరుకులు అందించాలని సూచించారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి నెల ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్ధేశిత సమయంలో పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్, ఆర్డీఓ రత్న కళ్యాణి, డీఎస్‌వో కిరణ్ పాల్గొన్నారు.

24 నుంచి ఆర్థిక అక్షరాస్యతపై వారోత్సవాలు

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 20 :రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు ఆర్థిక అక్షరాస్యత, మహిళా సాధికారతపై ఈ నెల 24 నుంచి 28వ తేదీ వరకు వారోత్సవాలు నిర్వహించనున్నట్లు నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్ ఒక ప్రకటనలో తెలిపారు. మహిళల కొరకు ఆర్థిక ప్రణాళిక పొదుపు నష్ట నివారణ చర్యలు, ఆర్థిక పరిపుష్టికి రుణాల పొందడం గృహ రుణాలు, ఉద్యోగినులకు స్వయం ఉపాధి పొందాలనే మహిళలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ సమన్వయంతో నిర్వహిస్తామని తెలిపారు.

చైన్ స్నాచింగ్‌కు యత్నం: కేసు నమోదు

ఎదులాపురం, ఫిబ్రవరి 20: ఆదిలాబాద్‌లోని తిలక్‌నగర్‌కు చెందిన చిట్యాల విజయ ఈ నెల 17వ తేదీన మధ్యాహ్న సమయంలో స్కూల్‌లో తన మనవడికి అన్నం తినిపించి తిరిగి వస్తున్న క్రమంలో బైక్‌పై వచ్చిన చైన్ స్నాచర్లు మెడలో నుంచి చైన్ లాగడానికి ప్రయత్నించారు. గమనించిన మహిళ అతడిని తీవ్రంగా ప్రతిఘటించి అరవడంతో భయపడ్డ దొంగ బైక్‌పై పారిపోయాడు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ విషయమే బాధితురాలు గురువారం టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ విష్ణు ప్రకాశ్ తెలిపారు.

ప్రతి ఒక్కరికీ ఉపాధి కల్పించాలి

పెంబి, ఫిబ్రవరి 20 : జాబ్‌కార్డు కలిగిన ప్రతి ఒక్కరికీ ఉపాధి హామీ పని కల్పించాలని డీఆర్డీవో విజయలక్ష్మి అన్నారు. గురువారం నిర్మల్ జిల్లా పెంబి మండలం మందపల్లి గ్రామంలో నర్సరీని పరిశీలించారు. మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులకు జాబ్‌కార్డు అందజేయాలని సూచించారు. పని ప్రదేశాలను గుర్తించాలన్నారు. నర్సరీలో మొక్కలు ఎండిపోకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమాకాంత్, టీఏ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ

ఖానాపూర్ రూరల్, ఫిబ్రవరి 20: నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్, గంగాయిపేట్ గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలను గురువారం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీలత తనిఖీ చేశారు. కేంద్రాల్లో పిల్లల బరువు, ఎత్తులను కొలిచారు. రికార్డులును పరిశీలించారు. ఆమె వెంట అంగన్‌వాడీ టీచర్లు ఉన్నారు.

బాధితులకు అండగా ఉంటాం

పెంబి, ఫిబ్రవరి 20 : నిర్మల్ జిల్లా పెంబి మండలంలోని రాయదారి గ్రామంలో విద్యుదాఘాతంతో ఏడు ఇండ్లు దగ్ధం కావడంతో కలెక్టర్ అభిలాష అభినవ్ బాధితులను అన్ని విధాలుగా ఆదుకొని అండగా ఉంటామని హామీ ఇచ్చారు. బాధితులకు ఆర్థిక సాయం, నూతన ఇండ్లు నిర్మించి ఆదుకుంటామన్నారు.

బెల్టుషాపులపై పోలీసుల దాడి

ఎదులాపురం, ఫిబ్రవరి 20: ఆదిలాబాద్‌లోని ఇందిరానగర్‌లోని బెల్టుషాపులపై గురువారం టూ టౌన్ పోలీసులు దాడులు నిర్వహించారు. ఇందిరానగర్‌లో బెల్టుషాపుల్లో మద్యం విక్రయిస్తున్న షేక్ అబ్దుల్ ఫరీద్ నుంచి రెండున్నర లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ.2800 ఉంటుందని టూ టౌన్ ఎస్ఐ విష్ణు ప్రకాశ్ తెలిపారు. అదేవిధంగా అదే కాలనీలోని మరట్వార్ మధుకర్ నుంచి 2.8 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ.2770 ఉంటుందని పేర్కొన్నారు. వారిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఉపాధ్యాయుడిగా మారిన ప్రత్యేకాధికారి

ఇచ్చోడ(సిరికొండ), ఫిబ్రవరి 20: ఆదిలాబాద్ జిల్లా సిరికొండలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను గురువారం మండల ప్రత్యేకాధికారి(డీఎల్పీవో) ఫణిందర్ తనిఖీ చేశారు. పదో తరగతి విద్యార్థులకు ఉపాధ్యాయుడిగా మారి ఇంగ్లిష్, జీవ శాస్త్రాన్ని బోధించారు. విద్యార్థుల నుంచి సమాధానాలు రాబట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులకు హాజరుకావాలని సూచించారు. పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఆయన వెంట ఎంపీడీవో రవీందర్, ఇన్‌చార్జి హెచ్ఎం వేణుగోపాల్ రెడ్డి, ఉపాధ్యాయురాలు బిందు ఉన్నారు.

గురుకుల పాఠశాలలో వార్షికోత్సవం

నృత్యం చేస్తున్న విద్యార్థినులు

బోథ్, ఫిబ్రవరి 20: ఆదిలాబాద్ జిల్లా బోథ్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో గురువారం సాయంత్రం వార్షికోత్సవం నిర్వహించారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థినులకు వీడ్కోలు పలికారు. అంతకుముందు కార్యక్రమానికి బోథ్ సీఐ వెంకటేశ్వర్ రావ్, ఎంపీడీవో రమేశ్, ఎస్ఐ ప్రవీణ్ కుమార్, ప్రిన్సిపాల్ సంగీత జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం విద్యార్థినులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినులు, పోషకులు పాల్గొన్నారు.

పలువురిపై కేసు

బేల, ఫిబ్రవరి 20 : ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉండగా రాజకీయ పార్టీ పాటలు పెట్టి ర్యాలీ నిర్వహించిన పలువురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ దివ్యభారతి తెలిపారు. ఆమె తెలిపిన వివరాలు ప్రకారం శివాజీ మహారాజ్ శోభాయాత్రలో రాజకీయ పార్టీ పాటలు పెట్టిన వీడియో వైరల్ కావడంతో ఎన్నికల నోడల్ ఆఫీసర్ ఎంపీడీవో మహేందర్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఆమె తెలిపారు. ఎన్నికల అమలులో ఉన్నప్పుడు ర్యాలీలు నిర్వహించేటప్పుడు అర్డీవో అనుమతులు తీసుకోవాలని అన్నారు. బేలలో నిర్వహించిన ర్యాలీలో ఎలాంటి అనుమతులు తీసుకోకపోవడంపై వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నేటి నుంచి పత్తి కొనుగోలు

ఎదులాపురం, ఫిబ్రవరి 20 : ఆదిలాబాద్ మార్కెట్ యార్డులో సీసీఐ (భారతీయ పత్తి సంస్థ) ఆధ్వర్యంలో శుక్రవారం నుంచి పత్తి కొనుగోలు చేయనున్నట్లు మార్కెట్ కార్యదర్శి గజానంద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆధార్ సర్వర్ పునరుద్ధరణ కావడంతో నాణ్యమైన పత్తిని మాత్రమే సీసీఐ వారు కొనుగోళ్లు చేస్తారని పేర్కొన్నారు. రైతులు గమనించి వ్యవసాయ మార్కెట్ కమిటీకి సహకరించాలని కో